## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXII/58/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 24.07.2021 (శనివారం) నుండి 28.07.2021 (బుధవారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 23-36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 24-33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19-24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:** రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలోని చాలా చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

- రాష్ట్రంలో వివిధ జిల్లాలలో భారీ వర్షాలు కురిసినందున వర్షాధార పంట పొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి.

### వరి

- ముంపునకు గురైన వరి పొల్లాలో మురుగు నీటిని తీసివేయాలి మరియు తాత్కాలికంగా నత్రజని ఎరువులు వేయడం ఆపేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో, వరిలో బాక్టీరియా ఎండాకు తెగులు సోకుటకు అనుకూలం, తొలిదశ వ్యాప్తి నివారణకు, మురుగు నీటిని తీసివేసి 0.4 గ్రా. అగ్రిమైసిన్ లేదా 0.2 గ్రా. ప్లాంటోమైసిన్ మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నీరు సంవృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు స్వల్పకాలిక వరి రకాల నారుమళ్ళు పోసుకోవడానికి ఇది అనువైన సమయం.
- రైతులు తెలంగాణ సోన (RNR15048) వరి విత్తనాన్ని జూలై 25 వరకు నారు పోసుకోవాలి.
- వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారుమడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకే వారం రోజుల ముందు చల్లుకోవాలి.

## ప్రత్తి

- అధిక వర్షాలు మరియు ఆకాశం మేఘావృతమై ఉండడం వలన ప్రత్తిలో వడలు తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు, 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటర్ నీటికి కలిపి మొక్క మొదలు చుట్టూ నేలను తడపాలి.
- ఆకుమచ్చ తెగులు మరియు రసం పీల్చే పురుగుల నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మరియు 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో గూడు రాలుటకు అనుకూలం, నివారణకు, 2 మీ.లి. ప్లానోఫిక్స్ మందును పది లీటర్ల నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- వర్షాలు ఆగిన తర్వాత పైపాటుగా అదనపు మోతాదుగా ఎకరానికి 35 కిలోల యూరియా మరియు 10 కిలోల పోటాష్ వేసుకోవాలి.
- ప్రత్తిలో వర్షాలు ఆగిన తర్వాత, నేలలో పైపాటుగా ఎరువులు వేయలేని పక్షంలో 20 గ్రా. యూరియా లేదా 10గ్రా. మల్టీ-కె మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కంది

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో పైటోఫ్తోరా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, తెగులు గమనించిన చోట వ్యాప్తి నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడపాలి.
- ఆకుమచ్చ తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వర్షాలు ఆగిన తర్వాత, నేలలో పైపాటుగా ఎరువులు వేయలేని పక్షంలో 20 గ్రా. యూరియా లేదా 10గ్రా. మల్టీ-కె మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- వర్షాలు ఆగిన తర్వాత పైపాటుగా అదనపు మోతాదుగా ఎకరానికి 30 కిలోల యూరియా మరియు 15కిలోల పోటాష్ వేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఎర్వినియ ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 100 కిలోల వేప పిండి మరియు 4కిలోల బ్లీచింగ్ పౌడర్ కలిపి పొలమంతా చల్లుకోవాలి.

## నోయాచిక్కుడు

- వర్షాలు ఆగిన తర్వాత, నేలలో పైపాటుగా ఎరువులు వేయలేని పక్షంలో 20 గ్రా. యూరియా లేదా 10గ్రా. మల్టి-కె మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నోయాచిక్కుడులో ఆకుమచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 2.5 గ్రా. కార్బెండజి మ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- అధిక వర్షాలు మరియు ఆకాశం మేఘావృతమై ఉండడం వలన కూరగాయ పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు ఈ క్రింది యాజమాన్య పద్ధతులు పాటించవలెను.
  - 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి నారుమడిని పూర్తిగా తడపాలి.
  - నారుమళ్ళలో మురుగు నీటి వసతిని ఏర్పాటు చేసుకోవాలి.
  - విత్తే ముందు కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ మరియు 3 గ్రా. కాప్టాన్ చొప్పున విత్తనా శుద్ధి చేసి నారుమడిలో రసం పీల్చే పురుగులు మరియు ఆకుమచ్చ తెగుళ్ళను నివారించవచ్చును.
  - విత్తనాలను ఎత్తైన నారుమళ్ళలో 10 సెం. మీ ఎడంతో వరుసలలో విత్తుకోవలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త
(అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231